


నవభూమి
తెలంగాణ
అనుబంధం
23 మే,2025 శుక్రవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in


# చిక్కుల్లో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

- దేశ బహిష్కరణకు గురయ్యే నేరం చేసిన ఎమ్మెల్యే అత్త
- అమెరికా పౌరసత్వంతో తెలంగాణలో భూములు కొనుగోలు
- జూన్ 19 లోపు వివరణ ఇవ్వాలన్న హైకోర్టు





[3]

(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA

THURSDAY ,THE FIRST DAY OF MAY TWO THOUSAND AND TWENTY FI

:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE C.V. BHASKAR REDDY

WRIT PETITION NO: 13811 OF 2025

Between:

Pakanati Damodar Reddy, S/o Sudershan Reddy, Aged about 63 years, Agriculture, Resident of Ilenda village, Wardhannapet Mandal, Warangal dis

...Petiti

AND

1. The State of Telangana, Rep by its Principal Secretary, Departme Revenue Secretariat, Hyderabad.
2. The Chief Commissioner of Land Administration, Nampally Station R Abids, Hyderabad-500001
3. The District Collector, Mahabubad, Mahabubad District.
4. The Revenue Divisional Officer, Toruru Revenue Division, To Mahabubad District.
5. The Tahsildar, cum Joint Subregistrar, Torrur Mandal, Mahabubad Di District
6. The Joint Director, Enforcement Directorate, Hyderabad Zone, 3rd F Shakar Bhavan, Fathe Maidan Road, Hyderabad-500004.
7. Hanumandla Jansi Lakshmi Reddy, W/o Hanumandla Rajender Reddy, about 61 years, Occ. Business, Resident of H.No. 8-2-293/BB/69/B, Roa 71, Navanirman Nagar, Jubilee Hills, Hyderabad.
8. Hanumandla Rajender Reddy, son of Aged about years, Occ. Busi Resident of H.No. 8-2-293/BB/69/B, Road No: 71, Navanirman Nagar, Ju Hills, Hyderabad.

...Respond



**తుమ్మలపల్లి ప్రసాద్ / నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్: హైదరాబాద్ మే 22:** ఆది నుంచి ఆమెది వివాదాస్పదమే. ఆమే హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. అమెరికా పౌరసత్వం ఉండి కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో అకస్మాత్తుగా కాంగ్రెస్ పార్టీ తరపున పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ ను ఆశించింది. అప్పటివరకు రేసులో ఉన్న ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి, ఆమె అర్హురాలు కాదని చెప్పినా వినకుండా కాంగ్రెస్ అధిష్టానం ఆమెకే మొగ్గు చూపింది. తిరుపతి రెడ్డి చెప్పిందే నిజం అయ్యింది. ఆమె పోటీకి అనర్హురాలు అయ్యే సరికి ఆమె తన కోడలిని అకస్మాత్తుగా తెరపైకి తెచ్చింది. పాలకుర్తి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా కోడలు యశస్విని రెడ్డి ని గెలిపించుకుంది. నేడు పాలకుర్తిలో అత్తే షాడో ఎమ్మెల్యే అనే ప్రచారం జోరుగా సాగుతోంది, ఇదే వేరే విషయం అనుకోండి. కానీ నేడు హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి వివాదాస్పద భూమి కొనుగోలు విషయంలో హైకోర్టు షోకాజు నోటీసు జారీ చేసింది. 2017లో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరులో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేం దర్రెడ్డి దంపతులు 75 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం ఈ స్థలంలో శంకుస్థాపన చేయడంతో ఈ భూమి వ్యవహారం వెలుగుచూసింది. ఈ స్థలాన్ని విదేశీయురాలైన ఝాన్సీరెడ్డి ఎలా కొనుగోలు చేసిందని వర్ధన్నపేట, ఇల్లంద ప్రాంతానికి చెందిన దామోదర్రెడ్డి హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో భారత పౌర సత్వాన్ని వదిలి అమెరికా పౌరసత్వం స్వీకరించిన ఝాన్సీరెడ్డి, విదేశీ మారక వ్యవహారాల చట్టం ప్రకారం వ్యవసాయ భూమి కొనుగోలు చేయడం నేరం. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు చూపి భూమిని కొనుగోలు చేశారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ పిటిషన్ పై మే 1న హైకోర్టులో జడ్జి సీవీ భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై జూన్ 19లోపు వివరణ ఇవ్వాలని రెవెన్యూ అధికారులతో పాటు ఝాన్సీరెడ్డి, రాజేందర్రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఫెమా చట్టం ప్రకారం విదేశీ పౌరులు వ్యవసాయ భూములు కొనుగోలు చేయడం నేరమని, గతంలో ఇలాంటి ఆస్తులను ప్రభుత్వమే స్వాధీనం చేసుకున్న దాఖలాలు ఉన్నాయని పిటిషన్లో ప్రస్తావించారు. ఈ కేసుతో కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి లీగల్ గా చిక్కుల్లో పడ్డారు. న్యాయపరంగా ఈ వ్యవహారం ఏ దిశగా మలుపు తీసుకుంటుందన్నదే ఆసక్తికరంగా మారింది. కాగా ఆనాడు కాంగ్రెస్ టికెట్ ఇవ్వొద్దని ఝాన్సీ రెడ్డి ని గట్టిగా వ్యతిరేకించిన యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి ఈ కోర్టు నోటీసుల గురించి మాట్లాడుతూ అనేక అవినీతి ఆక్రమాల పుట్ట ఈ విదేశీ వనిత మీద మా పోరాటం అంతిమదశకు చేరుతోంది! చివరికి ధర్మం గెలవాల్సిందే! నేను పలుమార్లు ఈ అహంకార విదేశీ వనిత గురించి చెప్పిన అన్ని విషయాలు అక్షర సత్యమయ్యాయని డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అంటున్నారు. ఇది ఏ మలుపు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మేరకు డ్యామేజ్ చేస్తుందో మరి!

# భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం మే 22 నవభూమి ప్రతినిధి:** దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిన ఉద్యమకారుడు, హక్కుల కార్యకర్త అన్నారు. దళిత పాఠశాలలు స్థాపించి బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారన్నారని ప్రశంసించారు. అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణలకు, దళితుల అభ్యున్నతికి గట్టి పునాది వేశారన్నారు. మద్యపాన నిషేధం, గ్రంథాలయాలు ఏర్పాటు వంటి కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకుందామన్నారు

# తెలంగాణకు రైల్వే కనెక్టివిటీ పెంచాలి

- గ్రామీణ అనుసంధానాన్ని పెంచడానికి 6 కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 22:** మిర్యాలగూడ, నల్లగొండ రైల్వే స్టేషన్లను ఆధునీకరించాలి. యాదగిరి టూ హైదరాబాద్ ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పించాలి మౌలిక వసతుల కల్పనలో వేగం పెంచితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత ఊతం తెలంగాణకు మరిన్ని నగరాలతో రైల్వే నెట్ వర్క్ కల్పించాలి.. ఆధునీకరించిన బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభ్యర్థన ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా బేగం పేట సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం, తెలంగాణ అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పన కీలకపాత్ర పోషిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి రవాణా మార్గాలతో పాటు రైల్ కనెక్టివిటీని పెంచడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బేగం పేట తరహాలోనే నల్లగొండ, మిర్యాలగూడ రైల్వే స్టేషన్లకు ఆధునీకరించాలని ఆయన రైల్వే సహ కేంద్రాన్ని కోరారు. తెలంగాణ నుంచి మరిన్ని నగరాలకు రైల్ కనెక్టివిటీ పెంచాలని అభ్యర్థించారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట




వరకు ఎంఎంటీఎస్ మార్గాన్ని పొడిగించాలని కోరినట్లు గుర్తు చేసిన ఆయన.. ప్రస్తుతం టెండర్లు పిలిచారని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఎంఎంటీఎస్ సేవలు అందించాలన్నారు. ఎంఎంటీఎస్ మార్గం పొడిగింపుతో యాదగిరి గుట్టకు వచ్చే భక్తులతో పాటు ప్రతినిత్యం హైదరాబాద్ లో పని చేసుకునే చిరుద్యోగులు సహ వ్యాపారులకు తక్కువ ఖర్చుతో ప్రయాణం జరగడమే కాకుండా సమయం ఆదా అవుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే తప్ప చేతలు చూపించలేదన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటుతో పాటు ఈ రింగ్ రైల్ నిర్మాణం కూడా ప్రారంభించాలని ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పెంచేందుకు కట్టుబడి ఉంది.. గతంలో హైదరాబాద్ సహా తెలంగాణ అభివృద్ధి లో కీలకపాత్ర పోషించిన రింగ్ రోడ్ తరహాలోనే ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఈ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాధాన్య పాత్ర పోషిస్తుంది. ఈ రీజినల్ రింగ్ రోడ్ మార్గంలో హైదరాబాద్కు లాజిస్టిక్ హబ్ కనెక్టివిటీగా ప్రాంతీయ రింగ్ రైలు మార్గం ఏర్పాటు చేయాలని రైల్వేను అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో యాదగిరి గుట్ట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. భక్తులు ఎంతో మంది దర్శనార్థం చేరుకుంటారు. అంతేకాదు రోజుకు దాదాపు 50 వేలమంది హైదరాబాద్ టూ యాదగిరి గుట్ట మార్గం నుంచి చిన్నచిన్న ఉద్యోగాలు, పనుల కోసం ప్రయాణిస్తుంటారు. యాదగిరి గుట్ట, హైదరాబాద్ మార్గంలో ఎంఎంటీఎస్ పూర్తి చేయాల్సిన అవసరాన్ని నేను భువనగిరి ఎంపీగా ఉన్న సమయంలోనే రైల్వే మంత్రి ని అభ్యర్థించాను. ఎందరో చిరుద్యోగులు, పేదలు ప్రయాణ అవసరాలు తీర్చేలా ఎంఎంటీఎస్ మార్గాన్ని పూర్తి చేయాలని రైల్వేశాఖను కోరుతున్నట్లు వివరించారు. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాలతో మరింతగా రైల్వే అనుసంధానం పెంచాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని గతంలో ఎంపీగా పని చేస్తున్న సమయంలో అభ్యర్థనలు పంపానని గుర్తు చేస్తూ .. గ్రామీణ అనుసంధానాన్ని పెంచడానికి 6 కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు చేయాలని రైల్వే శాఖను కోరారు. ఇందుకోసం అవసరమైన భూసేకరణ సహా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పలు రైల్వే ప్రతిపాదనలు పంపిన సమయంలో సానుకూలంగా స్పందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి నా మన: పూర్వక ధన్యవాదాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈరోజు దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.





## లబ్ధిదారుడికి లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి,మే 22 (నవభూమి)** పూడూరు మండలం దేవనోని గుడా గ్రామానికి చెందిన పాండరయ్య భార్య అనంతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, వారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎం ఆర్ఎఫ్ నుండి 1,00,000 రూపాయల చెక్కును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే తమ ముఖ్య లక్ష్యమని, అవసరమైన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతుందని పేర్కొన్నారు

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట మే 23(నవభూమి):** చేగుంట మండలంలో రుక్మపూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న, అంజిరెడ్డి వాళ్ళ అమ్మ, బస్కి రత్నమ్మ, మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, రాజిరెడ్డి ,తాజా మాజీ జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, చేగుంట తాజా మాజీ జడ్పిటిసి ముద్దం శ్రీనివాస్ డిష్ రాజు టిఆర్ఎస్ నాయకులు అలీ సుదర్శనం టిఆర్ఎస్ సభ్యులు బంధువులు , తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి తిరిగి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### ఇంటింటికి తిరిగి సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రంగాపురం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. రాంచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చెక్కులను పంచారు. కార్యక్రమంలో నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి,గొడుగు పెద్ద ఎల్లస్వామి, ఎద్దుల శివరాజు,బండమీది లక్ష్మన్న, కావలి పెంటన్న తదితరులు పాల్గొన్నారు.



# కల్వరాల గ్రామంలో ప్రభుత్వం వరి కొనుగోలు చేయాలంటూ రాస్తారోకో చేసిన రైతులు

- అకాల వర్షాల కారణంగా తడిసి ముద్ద అయినా వరి ధాన్యం, రైతులను పట్టించుకోని ప్రభుత్వం





**వీపనగండ్ల మే 23 నవభూమి -** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో ప్రధాన రహదారిపై వరి కొనుగోలు చేయాలని రైతన్నలు రోడ్ ఎక్కి రాస్తారోకో చేసిన రైతన్నలు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,,రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో వరి కొనుగోలు కేంద్రాల్లో మరి కొనుగోలు చేయకుండా ఉండడం ద్వారా ధాన్యం తడిచిపోయి ములక ఎత్తడంతో రైతులు నాన్నకు ఇబ్బందులు పడుతున్నారని పట్టించుకోని ప్రభుత్వం, అలాగే వరి ధాన్యం వర్షాల కారణంగా మ్యాచర్ రాకపోవడంతో రోజులు తరబడి కొనుగోలు కేంద్రాలలో ఎదురుచూస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని చెబుతున్న మరొకసారి రైతులను మోసం చేస్తుందని అన్నారు. అలాగే తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి తరుగు, తాలు పేరుతో క్వింటాలకు రెండు నుంచి మూడు కేజీల వరకు తీయడం రైతులను దోచుకోవడం తప్ప వేరే మార్గం లేదన్నారు. తరుగు, తాలు పేరుతో జరుగుతున్న మోసాన్ని అరికట్టాలన్నారు. ఇలాంటి చర్యలు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వరిని కొనుగోలు చెయ్యాలన్నారు. తక్షణమే రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రైతులు ఆందోళన చేస్తే జాయింట్ కలెక్టర్ తొందరలోనే లారీలు పంపించి ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు పంపిస్తామని హామీ ఇచ్చారు అయినప్పటికీ ఇప్పటివరకు అలాగే ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణ గౌడ్, మధుగాని కృష్ణయ్య, తెలుగు గోపాల్, తంగడి శాంతయ్య, సత్య శీలా రెడ్డి, రవీందర్ రెడ్డి, శివరాజ్, బండారి బాబు, మధుగాని రాజు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# అర్హత కలిగిన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు
- హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కిందిస్థాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి
- ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు
- అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** అర్హత కలిగిన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు. హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కిందిస్తాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అర్హత కలిగిన వారికి మాత్రమే ఇల్లు మంజూరుకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు కాకుండా ప్లాట్ వద్ద దిగిన ఫొటోలు ఉండటంతో అనుమానం వచ్చిన కలెక్టర్ ఇల్లవద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఉన్న ఇల్లు శిథిలావస్తలో ఉండటంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు. అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శేరుపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పక్కా గృహంలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన పంచాయతీ సెక్రెటరికీ షోకాజ్ నోటీసులు జారి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను ఆదేశించారు. కిందిస్తాయి ఉద్యోగి చేసిన సిఫారసును పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ డి ఇ విటోభా, తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవినారాయణ తదితరులు పాల్గొన్నారు.





## శిక్షణా తరగతులు ప్రయోగశాల వంటివి

### ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పూర్తిగా అవగాహన చేసుకుని విద్యార్థులకు ఎఫ్ఎల్ విధానంలో బోధన నిర్వహించాలి

### పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు




**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఒక ప్రయోగశాల వంటివని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పూర్తిగా అవగాహన చేసుకుని విద్యార్థులకు ఎఫ్ఎల్ విధానంలో బోధన నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, మండలంలో వివిధ ఉపాధ్యాయులు, సిఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు కాదు పేదవారికి  ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

### ప్రతి గ్రామంలో సర్వే చేయాలి

### వెరిఫికేషన్ లిస్టులో 80 శాతం కాంగ్రెస్ నాయకుల పేర్లు

### గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల హవా

### బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ డి. వెంకటేష్




**పరిగి,మే 22 (నవభూమి)-** ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్లను గుర్తించాలని బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ డి. వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు, ఇల్లు లేని వారందరికీ, సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లలో ఇంటి అద్దెకు ఉంటున్న వారికి ఒకే ఇంటిలో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలకు మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక మంది పేదలు  సంవత్సరాల నుండి ఇండ్ల నిర్మాణం కోసం  ఎదురుచూస్తున్నారని అనేక మందికి ఆర్థిక సహాయం లేకపోవడంతో ఇండ్ల నిర్మాణం చేయలేకపోతున్నారని అన్నారు. నిజమైన నిరుపేదలకు  ఇల్లు కేటాయించకుండా కాంగ్రెస్ లీడర్లకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఏమిటని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఏమిటని ఇందిరమ్మ ఇండ్లు వెరిఫికేషన్ లిస్టులో నిరుపేదలకు కాకుండా 80 శాతం పైగా కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నాయని తెలియజేశారు

## పూడికతీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

**ఓదెల, మే 22 (నవభూమి)-** ఓదెల మండలం మీదుగా కాల్వశ్రీరాంపూర్ చివరి ఆయకట్టుకు నీరు చేరుకునేలా కాలువల్లో పూడికతీత పనులు పకడ్బందీగా నిర్వహిం చాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.


## చింతల ఆంజనేయస్వామిని దర్శించుకున్న

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు

- ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే
- ఆంజనేయ స్వాములు కోరిన కోరికలను నెరవేరాలి
- సంకల్పసిద్ధికి,నమ్మకానికి,అపూర్వ స్నేహానికి కార్యసాధనకి నిదర్శనం హనుమంతుడు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** హనుమాన్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లాలో వనపర్తి పట్టణంలోని చింతల ఆంజనేయ స్వామి టెంపుల్ లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, శారదా రెడ్డి దంపతులు చింతల ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆంజనేయ స్వాముల 41 రోజు ఇరుముడి కట్టుకొని కఠిన దీక్షతో ఆంజనేయ స్వామి మాల వేసుకుని పవిత్రంగా ఆ ఆంజనేయ స్వామి శ్లోకాన్ని స్మరించుకుంటూ 41 రోజు పూర్తి చేసుకొని గురువారం ఇరుముడి కట్టుకొని ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వెళుతున్న సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు  తూడి మేఘా రెడ్డి శారదా రెడ్డి దంపతులు ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వాములు కోరిన కోరికలను నెరవేరాలని ఆ ఆంజనేయస్వామిని మొక్కుకోవడం జరిగింది. శ్రీ గురు చరణ సరోజ రాజ నిజమేనా ముకుర సుధారీ వరనౌ విమల యశజోదాయక ఫలచారీ బుద్ధి హీనతను జానీకై సుమిరౌ పవన కుమార్ బలబుద్ధి విద్యా దేహు మోహి హరహు కలేశ వికార్. సంకల్పసిద్ధికి, నమ్మకానికి, అపూర్వ స్నేహానికి కార్యసాధనకి నిదర్శనం హనుమంతుడు.ఆ ఆంజనేయుడు అన్ని విధాలుగా మనకు అండగా నిలుస్తూ ప్రతీఒక్కరి పనిలోనూ విజయం సాధించేలా ఆశీర్వదించాలని, కోరుకుంటూ వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, జిల్లా ఆర్టిఏ నెంబర్ జహంగీర్, అల్లాడి మురళీధర్ గౌడ్, ఈరపోగు శ్రీనివాసులు, రంజిత్ కుమార్, రఘు యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, వసీం, ఇర్ఫాన్, పజిల్, అనిల్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటు పడాలి

- భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలతో ఘన  నివాళులు
- మాదారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి
- అభివృద్ధి సాధించగలరనే విశ్వాసంతో హైదరాబాద్ లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు
- వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషి, వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యం



**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటు పడాలని ఆర్డీఓ సుబ్రమణ్యం అన్నారు. భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి ఉత్సవాలను గురువారం ఐ.డి. ఒ.సి. ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరఫున అధికారికంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆర్డీఓ తో పాటు, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, సంఘ నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మాదారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారనీ, విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి సాధించగలరనే విశ్వాసంతో హైదారాబాద్ లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. సమాజంలో ఉన్న జోగిని,దేవదాసి,వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషి చేశారని తెలిపారు. ఆది ఆంధ్ర సభ నిర్వహించి దళితులను, అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఈ.డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. డి. అఫ్జల్, సంఘం నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే దంపతులు

**పేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదం**

**బీచుపల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితుడు**

**కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని సేవించుకుంటారని వేద పండితులు వివరణ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** హనుమాన్ జయంతి వేడుకను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు గురువారం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదం ఇచ్చారు. బీచుపల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితుడని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని సేవించుకుంటారని వేద పండితులు వివరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,,పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా గ్రామపాలన అధికారి పరీక్షలు

**సిరిసిల్ల మే 22(నవభూమి ప్రతినిధి):** గ్రామపాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆదేశించా రు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం గ్రామపాలన అధికారి పరీక్షల నిర్వహణపై ఎస్పీ మహేష్ బిగీతేతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామపాలన అధికారి పరీక్షలకు సిరిసిల్ల జిల్లాలో 65 మంది అభ్యర్థులు హాజరవుతారని గీతానగర్‌లోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవె న్యూ డివిజనల్ నోడల్ అధికారిగా ఈ పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8గంటల వరకు ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షాకేంద్రాలకు సెల్ ఫోన్‌లు, చేతిగడియాలను అనుమతివ్వవద్దన్నారు. పరీక్షలు ముగిసి న తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్‌చేసి ఎస్కార్ట్‌తో కన్వీ నర్ జేఎస్టీయూ హైదరాబాద్‌కు తరలించాలన్నారు. పరీక్ష కేంద్రం లో ప్రతి బెంచ్‌కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల గెటు ఉదయం 10గంటలకు మూసివేయడం జరుగుతుం దని, గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించ వద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ కోరారు

# అంజన్న ఆశీస్సులతో సమృద్ధిగా పాడిపంటలు

- రంగాపురం భక్తాంజనేయ స్వామిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు



**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** వనపర్తి నియోజకవర్గంలో చివరి ప్రాంతమైన పెబ్బేరు మండలం రంగాపురం భక్తాంజనేయ స్వామి అంజన్న ఆశీస్సులతో నియోజకవర్గమంతా పచ్చటి పంట పైర్లతో కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకొని గురువారం పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆంజనేయుడు ఉంటాడని ఆంజనేయస్వామి ఉన్న గ్రామం సుఖశాంతులతో ఉంటుందన్నారు. సంకల్ప సిద్ధికి నమ్మకానికి అపూర్వ స్నేహానికి సాధనకి నిదర్శనం హనుమంతుడు ఆంజనేయుడు అన్ని విధాలుగా మనకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి పనిలోనూ విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరుకుంటూ వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హనుమ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు,నాయకులు సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,యాపర్ల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మధుసూదన్ గౌడ్, రంగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, బాపనపల్లి రమేష్,మాజీ ఉప సర్పంచ్ పులేందర్ రెడ్డి,సాయి రెడ్డి,గొడుగు పెద్ద ఎల్లస్వామి,దాది శేఖర్,దాది రాముడు,పిట్ట మన్నెం,అలేటి నాగరాజు,కమ్మరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రానున్న మూడు, నాలుగు రోజులు జిల్లాలో వర్షాలు పడే అవకాశం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్
- ప్రజలు డామిని యాప్‌ను మొబైల్ ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** రానున్న మూడు నాలుగు రోజులు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, విపత్తు నిర్వహణ ప్రత్యేక అరవింద్ కుమార్, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి. ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ రానున్న మూడు నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు పండించిన ధాన్యం తడిచిపోకుండా కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు వర్షం పడితే తడిచిపోకుండా టార్ఫాలిన్ లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2.90 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించడం జరిగిందని తెలిపారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ధాన్యం తడిచిపోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాతావరణ రిపోర్టు ముందుగా తెలుసుకోడానికి దామిని యాప్. వర్షాభావ వాతావరణం పరిస్థితులు ముందుగా తెలుసుకోడానికి ప్రజలు డామిని యాప్ ను మొబైల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రైతులు ఈ యాప్ వల్ల ముందస్తుగా వాతావరణ వివరాలు తెలుసుకొని పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, కో ఆపరేటివ్ అధికారి బి.రాణి, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు

# భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త

**కోల్‌సిటీ, మే 22(నవభూమి ప్రతినిధి):** ఎంపీ భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సం స్కర్త అని, హైదరాబాద్ సంస్థా నంలో సంస్కరణలకు కృషి చేసిన మహోన్న తుడని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. గురువారం భాగ్యరెడ్డివర్మ జయంతి సందర్భంగా కమిషనరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. సీపీ మాట్లాడుతూ ఆంధ్రసభ స్థాపకుడిగా హైదరాబాద్‌లో దళిత పాఠశాలను ప్రారంభించి దళితుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశార న్నారు. అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సీ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఎస్‌బీ ఇన్ స్పెక్టర్ పురుషోత్తం, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. నగరపాలకసంస్థ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీహరి, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, ఏఈ చంద్రమౌళి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పక్కాగా అమలు అవ్వాలి

### అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** నిరుద్యోగ యువత యువకుల ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని, అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు. అందులో కేటగిరి వైజ్ గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం 6600 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ పాల్గొన్నారు

# పెబ్బేరు వాసవీమాత ఆలయంలో హనుమాన్ ఉత్సవాలు

### తమలపాకులతో ప్రత్యేక పూజలు
### స్వామి వారికి పంచామృతాభిషేకం
### భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ
### ఆంజనేయస్వామి భక్తులకు విశేష అలంకరణలో దర్శనం



**వనపర్తి మే 22(నవభూమి ప్రతినిధి):** హనుమాన్ జయంతి సందర్భంగా పెబ్బేరులోని గురువారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కిట్టు శర్మ స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. తమలపాకులతో పూజలు చేశారు. వివిధ రకాల పూలదండలు, వడ మాలలతో స్వామివారిని విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. గురువారం ఆంజనేయస్వామి భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు





# మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులకు ఘనంగా సన్మానం






**ఉమ్మడి మహబూబ్ నగర్ మే 22(నవభూమి బ్యూరో):** మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా ఎంతో ఉత్కంఠగా మధ్యలో నడిచిన ఎన్నికలు. ఇండిపెండెంట్ అభ్యర్థి అధ్యక్షులుగా హెచ్ ఎం టివి కరస్పాండెంట్ నరేంద్రచారి వారి టీం సభ్యులను, మహబూబ్ నగర్ సూరవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ లో గురువారం అధ్యక్షులు నరేంద్రచారిని మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు గోరేటి రమేష్, అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుర్యవంశం. పరశు రాముడు, కోశాధికారి బి.రమేష్, హెచ్ ఎం టివి గద్వాల స్ట్రింగర్ గోకరన్న,కె.వినోద్ మెమొంట్ తో సన్మానం చేశారు

# ప్రణాళికాబద్ధంగా ఆలయ విస్తరణ పనులు

**వేములవాడ మే 22(నవభూమి ప్రతినిధి):** వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్‌లో మున్సిపల్ పరిధిలోని 484 మందికి ఇందిరమ్మ రెండవ విడుత ఇళ్ల మంజూరు ఉత్తర్వులను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూతో కలిసి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇళు లేని నిరుపేదలకు మొదటి విడుతలో ప్రభు త్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసు కున్నప్పటికి నిరుపేదలకు ఇళ్లు మంజూరు కాలేదని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవ ర్గంలో కొన్ని వేల కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదగా శంకుస్థాపన చేశా మని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ రాజన్న ఆలయానికి ప్రతి యేటా రూ.100 కోట్లు విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికి ఆలయం అభివృద్ధికి నోచుకో లేదని అన్నారు. వర్షకాలం ముగిసిన తరువాత మూడో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామన్నారు. గుడిచెరువులో మురుగునీరు కలువకుండా, మూలవాగు శుభ్రం చేయ డానికి 9 కోట్ల రూపాయల ఖర్చుతో నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. వేముల వాడ ఆలయ విస్తరణ పకడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు. ఆలయం మూసివేస్తా మని లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రతి నిత్యం స్వామివారికి పూజలు జరుగుతాయన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ, ప్రజ లకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. 400 నుంచి 600 అడుగుల లోపు నిర్మాణం జరుగుతే నాలుగు దశల్లో గ్రీన్ చానల్ ద్వారా రూ.5 లక్షల సహాయం అందిస్తామని అన్నారు. బేస్‌మెంట్ దశలో రూ.లక్ష, గోడల నిర్మాణ సమయంలో రూ.లక్ష స్లాబ్ దశలో రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత మరో లక్ష రూపాయలు అందిస్తామని అన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు కూడా



రెండవ దశలో ఇళేకల తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం తరపున ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

**భూమిలేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు..**
**కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

భూమిలేని నిరుపేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అందించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రణాళిక రూపొందిస్తున్నామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వు పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాబోయే రోజుల్లో భూమి లేని నిరుపేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చర్యలు తీసుకుంటుందన్నారు. వేముల వాడ పట్టణ పరిధిలో గురువారం పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు 30రోజుల్లో ప్రారంభించాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పేదలకు పూర్తి సహకారం అందిస్తామని, పెట్టుబడి లేని పేదలకు లక్ష రూపాయలు స్వయం సహాయక మహిళ సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పీడీ హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్‌చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు ఉన్నారు.

# వానాకాలం సాగుకు సన్నద్ధం

**చింతలమానేపల్లి, మే 22(నవభూమి ప్రతినిధి):** జిల్లాలో వానాకాలం సాగు కోసం రైతులు సన్నద్ధం అవుతున్నారు. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటూనే పంటలు వేసేందుకు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. నల్లమట్టి వేయడంతో పాటు జూన్ ఆరంభంలో వర్షాలు పడగానే విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో పత్తి, వరి, సోయా, కంది, మొక్కజొన్న పంటలతో పాటు ఆరుతడి పంటలు వేసేందుకు విత్తనాలు సమకూర్చుకుంటున్నారు. యాసంగి సాగు ముగియడంతో రైతులంతా వానాకాలం పంటల సాగుపైనే దృష్టి పెట్టి భూములను చదును చేస్తున్నారు. పశువుల ఎరువులను, నల్లమట్టిని వేసి పంటలకు అనువుగా తయారు చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తుండగా అధికారులు మాత్రం తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. నాసిరకం విత్తనాలు అమ్మకుండా చూడడంతో పాటు, గుర్తింపుపొందిన విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు రశీదులు ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలు ఇస్తున్నారు. ఇప్పటికే పలు మండలాల్లోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలని ఆదేశించారు.

**సాగు అంచనా 4,45,049 ఎకరాలు..**

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 4,45,049 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో అధిక శాతం మంది పత్తినే సాగుచేయనున్నట్లు భావిస్తున్నారు. ఈ మేరకు 6.70 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం కంటే పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు లెక్కలు వేశారు. పత్తి 3,35,363 ఎకరాలు, వరి 56,861 ఎకరాలు, కంది 30,430 ఎకరాలు, మొక్కజొన్న 1000 ఎకరాలు, జొన్న, పెసరా, మినుములు, సోయాబీన్, మిరప, వేరుశనగ, ఆముదాలు, నువ్వులు 21,395 ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉన్నదని అధికారులు అంచనాలు రూపొందించారు. వీటికి అవసరమైన యూరియా 60,081 మెట్రిక్ టన్నులు, డీఏపీ 40,054 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ(మ్యూరియేట్ ఆఫ్ పొటాషియం) 10,013 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌సీ 20,027 మెట్రిక్ టన్నులు, జిల్లాకు కావాల్సిన ఇతర ఎరువులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**విత్తనాలు కొనుగోలు చేస్తున్న రైతులు..**

రైతులు పత్తి, వరి, ఇతర వివిధ రకాల పంటల సాగు కోసం అవసరమైన విత్తన ప్యాకెట్లు కొనుగోలు చేస్తున్నారు. విత్తనాలకు ఎలాంటి ఇబ్బందిలేకండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వరికి సంబంధించి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న, ఇతర విత్తనాలు మాత్రం ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేసే అవకాశం ఉన్నది. ఇప్పటికే పలు షాపుల్లో విత్తనాలను డీలర్లు అందుబాటులో ఉంచారు.